ప్రజాశక్తి

గురువారం 16 నవంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నేలవాలిన వరి పంట

నేలవాలుతున్న వరి పైరు

తుపాను హెచ్చరికలతో రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రస్తుతం డెల్టా ప్రాంతంలో వరి పైరు కంకి పాలు పోసుకునే దశలో ఉంది. ఈ సమయంలో వాతావరణ మార్పులు, తుఫాను హెచ్చరికలతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు, అమర్తలూరు, చుండూరు మండలాలతో పాటు డెల్టా ప్రాంతంలోని తెనాలి, రేపల్లె డివిజన్లో కూడా అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం వరిపైరు పాలు పోసుకునే దశలో ఉంది. ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికి అక్కడక్కడా వరి పైరు నేల వాలింది. ప్రస్తుతం వాయుగుండం ప్రభావం, తుపాను హెచ్చరికలతో కంకి దశలో ఉన్న పైరు ఏ మాత్రం వర్షం, గాలి వీచినా పూర్తిగా నేలమట్టం అయ్యే పరిస్థితి కనిపిస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో 80 వేల ఎకరాలకు పైగా వరి పంట కంకి, కోత దశకు చేరుకున్నాయి. గత నెల రోజులుగా ఎలాంటి వర్షాలు లేక పలు ప్రాంతాల్లో వరిపైరు ఎండిపోయి రైతులు నీరు పెట్టేందుకు అష్టకష్టాలు పడ్డారు. పలు ప్రాంతాల్లో నీరు అందక ఎండిపోయిన పొలాలు కూడా ఉన్నాయి. ఏదో ఒక విధంగా నష్టాలను చవిచూసి సాగుచేసిన పైరును కాపాడుకొని పంట చేతికొస్తుందనుకున్న తరుణంలో తుపాన్ హెచ్చరికతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. పైరుకు అవసరమైన సమయంలో కురవని వర్షం పంట చేతికి వచ్చే సమయానికి కురవటానికి సిద్ధంగా ఉండటంతో పంటలు ఏ విధంగా చేతికందుతాయో కూడా అర్థం కాక ఆందోళన గురవుతున్నారు. గత నాలుగైదు ఏళ్లుగా ప్రకృతి రైతుపై కన్నెర్ర చేసి పంటలు చేతికందే సమయంలో వర్షాలు, తుపాన్లతో పంటలు పూర్తిస్థాయిలో దక్కకుండా పోతున్నాయని రైతులు అంటున్నారు. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి దాపురుస్తుందేమోనని భయంతో ఉన్నారు. పైరు నేల వాలితే రైతుకు అన్ని విధాలా నష్టమే జరుగుతుంది. పంట దిగుబడులు తగ్గిపోవడమే కాక ఉన్న గింజ కూడా రంగు మారి ధరలో కోత విధించబడే అవకాశాలు కూడా ఉన్నాయని ▶ 2లో

నేను ఉన్నంత వరకు..

భూవివాదాలు రానివ్వను..

- భూ బాధితులందరికీ న్యాయం చేస్తా..
- అక్రమాలు చేసినా ఏ బ్లాస్టర్డ్ అయినా నాశనమై పోతాడు..
- మేయర్ భర్తపైనా విచారణ చేయాలని చెప్పా..
- మీడియాతో ఎమ్మెల్యే బాలినేని..

మీడియాతో మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తాను ఉన్నంత వరకు ఒంగోలులో భూ వివాదాలు రాకుండా గట్టి చర్యలు తీసుకుంటానని, ఒంగోలు నగరంతో పాటు చుట్టుపక్కల నకిలీ పట్టాలు, డాక్యుమెంట్లు, భూ ఆక్రమణలు, కబ్జాల ద్వారా భూములు కోల్పోయిన బాధితులందరికీ న్యాయం చేస్తానని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. కొత్తపట్నం సమీపంలోని బకింక్ హెూం కెనాల్ బ్రిడ్జి నుంచి కొత్తపట్నం బీచ్ వరకు నూతనంగా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. తాను 30 ఏళ్లగా ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ఇలాంటి భూ కబ్జాలు ఎప్పుడూ చూడలేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గతంలో ఎప్పుడూ, ఎక్కడా లేని విధంగా భూ అక్రమాలపై సొంత నియోజకవర్గలో సిట్ విచారణ వేయించింది కూడా తానేనని స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ ఇలాంటి వ్యవహారం జరగలేదన్నారు. ఈ విచారణలో అనేక విషయాలు బయటకు వస్తున్నాయని వివరించారు. భూఆక్రమణల వెనుక ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మండువవారిపాలెం వద్ద భూ ఆక్రమణల విషయంలో మేయర్ భర్త హస్తం ఉందని విమర్శలు వస్తున్నాయని, దీని మీద కూడా విచారణ చేయాలని తాను ఒంగోలు ఆర్డీఓ, ఎమ్మార్వోకు ఈ పాటికే చెప్పడం జరిగిందన్నారు. మేయర్ భర్త తప్పుచేసినా ఆయన్ను కూడా వదిలే ప్రసక్తే లేదన్నారు. మండువవారిపాలెం వద్ద ఉన్న ఒక సర్వే నెంబర్లో భూ ఆక్రమణలు జరుగుతుంటే భూ హక్కుదారులు ఎందుకు ఇంతవరకు సిట్‌కు ఫిర్యాదు చేయలేదని ▶ 2లో

ప్రకాశం జిల్లాకు చెందిన రెడ్‌షర్ట్ వాలంటీర్లు

కదం తొక్కిన ఎర్రసైన్యం..

ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి సాధన లక్ష్యంగా సిపిఎం విజయవాడలో నిర్వహించిన ప్రజా రక్షణ భేరి బహిరంగ సభకు జిల్లా నుంచి యువత పెద్దఎత్తున హాజరయ్యారు. ముందుగా విజయవాడలో రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు జరిగింది. అందులో పాల్గొన్న ప్రకాశం జిల్లా యువతకు కంకణాల ఆంజనేయులు, వినోద్, కెఎఫ్.బాబు నాయకత్వం వహించారు.

27 నుంచి కులగణన సర్వే

- వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది వివరాలు నమోదు చేసుకుంటారు..
- ఈ సర్వే వివరాలు లీక్ కావు..
- కుల సంఘాల నాయకులతో కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో వివిధ సామాజికవర్గాలకు సంబంధించిన వివరాలను కచ్చితమైన గణాంకాలతో సేకరించడానికి ఈ నెల 27 నుంచి 'కుల గణన సర్వే' నిర్వహించబోతున్నట్లు కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ఈ ప్రక్రియలో అధికార యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించాలని వివిధ కుల సంఘాలు, మత పెద్దలను ఆయన కోరారు. ఈ అంశంపై వారితో ఆయన కలెక్టరేట్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం బుధవారం నిర్వహించారు. కుల గణన సర్వే ఉద్దేశాలను ఈ సందర్భంగా వారికి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఆయా వర్గాల వారికి మరింత మెరుగ్గా అందేలా విధానపరమైన నిర్ణయం తీసుకోవడంలో ఉపయోగకరంగా ఉండేలా ప్రభుత్వం ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ఈ వివరాలను నమోదు చేసుకుంటారన్నారు. ఈ సర్వేపై కుల సంఘాలు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కుల సంఘాలకు, మత పెద్దలకు ఈ సర్వేపై ఏమైనా సందేహాలు ఉంటే నివత్తి చేయడంతో పాటు సలహాలు, సూచనలు తీసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కులగణనను ఆధారంగా చేసుకునే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయబోమని, ఇప్పటివరకు వర్తిస్తున్న సంక్షేమ పథకాలేవీ తొలగింపబడవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సర్వే వివరాలు లీక్ కావని, మొబైల్ యాప్‌లో నమోదు చేయగానే అవి మొత్తం అప్పటికప్పుడే రాష్ట్ర ప్రభుత్వ డేటా బేస్‌లో భద్రపరచబడతాయన్నారు. ఏమైనా సమస్యలు, సందేహాలు ఉంటే జిల్లా యంత్రాంగం దష్టికి తీసుకురావడానికి ఆయా సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా శాఖలలో ప్రాంతాల వారీగా సబ్ కమిటీలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. వివిధ కుల సంఘాల నాయకులు, మైనార్టీ కులాల మత పెద్దలు మాట్లాడుతూ స్వతంత్ర్య భారతావనిలో తొలిసారి కుల గణన సర్వే చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. కులాల వివరాలతో పాటు ప్రజల ఆస్తులు, ఇతర సమాచారాన్ని నమోదు చేయాలని కోరారు. గ్రామాల నుంచి పట్టణాలకు వలస వెళ్లిన గిరిజన జాతుల వివరాలను కూడా ఈ సర్వేలో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. ముస్లింలలోని దూదేకులను కొన్ని చోట్ల ఓసి కులస్తులుగా నమోదు చేస్తున్నారని, అలా జరగకుండా ప్రభుత్వ క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన అవగాహన కల్పించాలని కోరారు. కులాలతో ▶ 2లో

వైసిపిలో టిక్కెట్ దక్కకపోతే

'జంకె' పయనమెటు.?

- విజయసాయిరెడ్డి పర్యటన తర్వాత ఆయన అనుచరుల్లో నిరాశ

జంకె వెంకటరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రంలో ఎన్నికల సమయం ఇంకా ఐదు నెలల గడువు ఉంది. కానీ మార్కాపురం నియోజకవర్గంలో మాత్రం వైసిపి టిక్కెట్ గొడవతో రాజకీయం ముందుగా వేడెక్కింది. సిట్టింగ్ ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డికి టిక్కెట్టు ఖరారు అన్నట్లుగా వైసిపి అగ్రనేత విజయసాయిరెడ్డి సంకేతం ఇవ్వడంతో వైసిపిలో టిక్కెట్టు ఆశిస్తున్న వారిలో గుబులు రేకెత్తింది.!

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మార్కాపురం అసెంబ్లీ సీటు కోసం ఆది నుంచీ ఆ పార్టీ నేతల మధ్య పోటీ కొనసాగుతోంది. మార్కాపురం నియోజకవర్గం ఆ పార్టీకి కంచుకోట కావడంతో పోటీ పడుతున్న నేతలు ఎక్కువనే చెప్పాలి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తరువాత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి తరపున జంకె వెంకటరెడ్డి రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో అదే పార్టీ నుంచి కుందురు నాగార్జునరెడ్డి ఘన విజయంతో తొలిసారిగా ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో జంకె వెంకటరెడ్డి వైసిపి టిక్కెట్టు ఆశిస్తున్న వారిలో ఉన్నారు. ఆయనతో పాటు వైసిపి రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి టిక్కెట్ ప్రయత్నాల్లో ఉన్నారు. మహిళా కోటాలో తనకు అవకాశం కల్పించాలని డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ కూడా పోటీలో నిలిచారు. మార్కాపురం నియోజకవర్గ సమావేశం ఒంగోలులో విజయసాయిరెడ్డి అధ్యక్షతన ఇటీవల నిర్వహించగా ఆ సమావేశంలో డాక్టర్ కనకదుర్గ పోటీ చేసే విషయమై తన మనసులోని మాటను బయటపెట్టారు. సిట్టింగ్ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డితో పాటు వైసిపికి పోటీ పడుతున్న వారి సంఖ్య ▶ 2లో

'జంకె' పయనమెటు.?

(మొదటిపేజీ తరువాయి)

నాలుగుకు చేరింది.

మార్కాపురం వైసిపిలో ఆది నుంచీ నేతల మధ్య ఎడముఖం.. పెడముఖం కొనసాగుతోంది. వైసిపి కార్యక్రమాలెన్ని జరిగినా ముఖ్య నేతలందరూ పాల్గొనేది అరుదుగా ఉంటోంది. అందరికీ ఆహ్వానం ఉందో లేదో తెలియదు కానీ.. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి సారథ్యంలో ఆ పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వైసిపి జిల్లా అధ్యక్ష బాధ్యతలు జంకె వెంకటరెడ్డికి అప్పగించినా జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో చురుగ్గా పాల్గొన్నా.. మార్కాపురం నియోజకవర్గంలో పాల్గొనడం అరుదుగా ఉంది. ఆ పార్టీ కీలక నేతలు పాల్గొంటే మాత్రం జంకె వెంకటరెడ్డి పాల్గొంటున్నారు. వెన్నా హనుమారెడ్డి కూడా అదే విధంగా కొనసాగుతున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే నాగార్జునరెడ్డితో మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డితో పాటు వెన్నా హనుమారెడ్డి కూడా సఖ్యతగా లేరనే చెప్పాలి. అందుకే ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి పాల్గొనే కార్యక్రమాల్లో వారు దూరంగా ఉంటున్నారని ఆ పార్టీ నేతలు అంటున్నారు. డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మాత్రం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

వైసిపి తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రతో వైసిపిలో గ్రూపు తగాదాలు భగ్గుమన్నాయి. ఈ నెల ఆరున బస్సు యాత్రలో భాగంగా మార్కాపురం విచ్చేసిన వైసిపి కీలక నేత, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి అనుకూలంగా వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో నాగార్జునరెడ్డి గెలుపు ఎంతో అవసరమని తన ప్రసంగంలో చెప్పారు. దీన్ని బట్టి నాగార్జునరెడ్డికి 2024లో ఎన్నికల బరిలో వైసిపి తరపున కుందురు నాగార్జునరెడ్డి మరోసారి బరిలో నిలుస్తారని ఆ పార్టీలో చర్చ సాగుతోంది. ఇదే క్రమంలో మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి పరిస్థితి ఏమిటనే చర్చ కూడా నడుస్తోంది. విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు జంకె అనుచరులకు రుచించడం లేదనే చెప్పాలి. వచ్చే ఎన్నికల్లో వైసిపి టిక్కెట్ దక్కకపోవచ్చనే అభిప్రాయానికి జంకె అనుచరగణం వచ్చినట్లు తెలిసింది. 2014లో వైసిపి తరపున గెలిచిన జంకె వెంకటరెడ్డి చివరివరకు జగన్‌మోహన్‌రెడ్డితో కొనసాగారు. అప్పట్లో వైసిపి ఎమ్మెల్యేలు కొందరు టిడిపిలోకి వెళ్లినా జంకె మాత్రం వైసిపిలో నిలబడిపోయారు. ఓ దశలో 'బంపర్ ఆఫర్' చేసినా జంకె తిరస్కరించినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు. 2019లో టిక్కెట్ దక్కకపోవడంతో అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా చెప్పినా న్యాయం జరగలేదనే ఆవేదనలో జంకె అనుచరులు ఉన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ జంకె వెంకటరెడ్డికి వైసిపి అధిష్టానం మొండిచేయి చూపనుందని, ఇప్పటి నుంచే మరోదారి చూసుకోవాలని అనుచరులు చెబుతున్నట్లు తెలిసింది. జంకె వెంకటరెడ్డి కూడా కనిగిరిలో జరిగిన వైసిపి బస్సు యాత్రలో పాల్గొనకపోవడంతో వైసిపిలో చర్చ సాగుతోంది. 2024 ఎన్నికల్లో జంకె వెంకటరెడ్డి పయనమెటోనని వైసిపితో పాటు టిడిపిలోనూ చర్చ కొనసాగుతుండటం గమనార్హం.

27 నుంచి కులగణన సర్వే

(మొదటిపేజీ తరువాయి)

పాటు వారు చేస్తున్న వత్తి వివరాలను కూడా సేకరించాలని విజ్ఞప్తి చేశారు. బలహీనవర్గాల కులాల పేరుతో నకిలీ ధవీకరణ పత్రాలు పొంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాల నాయకులు కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కొన్ని సచివాలయాలను యాధచ్ఛికంగా ఎంపిక చేసి ఈ సర్వే జరుగుతున్న తీరును తాము కూడా వ్యక్తిగతంగా పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో వ్యక్తం చేసిన సూచనలను రాష్ట్ర ప్రభుత్వం దష్టికి కూడా తీసుకెళతానని తెలిపారు. సమావేశంలో జేసీ కె.శ్రీనివాసులు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, జిల్లా బిసి సంక్షేమ అధికారి అంజల, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సురేష్ కన్నా, బిసి కార్పొరేషన్ ఈడీ ఎం.వెంకటేశ్వరావు, ఎస్.సి. కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, జిల్లా సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షులు బిళ్ళా చెన్నయ్య, జనం పార్టీ నాయకులు చప్పిడి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మట్టికి బదులు చెత్తతో మెరక

- అధ్వానంగా రహదారి
- రాకపోకలకు అవస్థలు
- నిలిచిన గృహ నిర్మాణాలు

రహదారిపై తోలిన చెత్త

ప్రజాశక్తి - భట్టిప్రోలు

జగనన్న కాలనీల్లో రహదారుల పరిస్థితి దుర్భరంగా మారింది. కొద్దిపాటి వర్షం కురిసినా రహదారులు మునిగి పోతున్నాయి. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. రహదారుల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు కేటాయించింది. అయితే పనులు చేపట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో లక్షలాది రూపాయలు వెచ్చించి గహ నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధపడి మెటీరియల్ తోలించుకున్న లబ్ధిదారులకు అవస్థలు తప్పడం లేదు. ఏమి చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. భట్టిప్రోలులో అతిపెద్ద అవుట్ ఉంది. దానిలో కనీస మౌలిక వస్తువులు లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. ప్రతివారం ఉన్నతాధికారులు గహ నిర్మాణాలపై క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయిన ప్పటికీ కాలనీలో పురోగతి ఏ మాత్రం కనిపించడం లేదు. భట్టిప్రోలు ఎల్1లో ప్రధాన రహదారిపై మట్టికి బదులు పంచాయతీ అధికారులు రహదారుల వెంట పారిశుధ్యం చెత్తను వేయటం పట్ల లబ్ధిదారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాలవల్లో తీసిన పూడికతీత మట్టిలో ముళ్ళు, గాజు పెంకులు, సీసాలు, ఇంజక్షన్ సూదులు ఉన్నాయని చెబుతున్నారు. ఎల్1 పరిస్థితి ఇలా ఉంటే ఎల్2, ఎల్3కి వెళ్ళటానికి మరో రెండు నెలలు సమయం పట్టే అవకాశం ఉందని లబ్ధిదారులు వాపోతున్నారు. ఈ రెండు లే ఔట్లకు ఎల్1 ద్వారానే వెళ్లాల్సి ఉంది. ఎల్1లోనే రహదారులు సరిగా లేకపోతే తాము అక్కడికి ఏ విధంగా వెళ్లాలంటూ ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి మరోమారు రహదారులతోపాటు ప్లాట్లు కూడా మునిగిపోయాయని చెబుతున్నారు. భట్టిప్రోలులో సుమారు 1000మందికి పైగా పట్టాలు మంజూరు చేశారు. అందులో ఇప్పటివరకు 300కు మించి గహ నిర్మాణాలు ప్రారంభించలేదు.

కాలనీలోకి నీరు రాకుండా చర్యలేవి?

కోట్లాది రూపాయలు వెచ్చించి భట్టిప్రోలు జగనన్న కాలనీ నివేశన స్థలాలకు పంట పొలంలో నుంచి సాగునీరు రాకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

తహశీల్దారుకు నాయకుల వినతి

ప్రజాశక్తి-దర్శి

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఆమోద దినోత్స వాన్ని ఈ నెల 26న ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వం నిర్వహించాలని ప్రజా సంఘాల నాయకులు గర్నెపూడి ప్రేమ్‌కుమార్, రాచపూడి మోషే కోరారు. ఈ మేరకు తహశీల్దారుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు కావూరి నాగమణి, నాగేంద్రం, బెంజిమెన్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

నేను ఉన్నంతవరకు భూవివాదాలు రానివ్వను..

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. ఈ వ్యవహారం చూస్తేంటే అవతల వారిది కూడా తప్పు ఉందని అను మానించాల్సి వస్తోందన్నారు. అటూ, ఇటూ విచారణ చేయాలని చెప్పామని, ఆ భూమి వ్యవహారంలో నిజా నిజాలు తేల్చి ఎవరికీ భూమి మీద హక్కు లేకుంటే ఆ మొత్తం భూమిని ప్రభు త్వానికి స్వాధీన పరిచేందుకు చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. పేదల ఆస్తులు అక్రమంగా కొల్ల గొట్టాలని చూసే ఏ బ్లాస్టర్డ అయినా నాశనమైపోతాడని బాలినేని వ్యాఖ్యానించారు.

నేలవాలుతున్న వరి పైరు

(మొదటిపేజీ తరువాయి)

అంటున్నారు. దీనికి తోడు పడిపోయిన పంట కోత కోయటానికి కూలీలు ఎకరాకు రూ.8 వేల నుండి రూ.12 వేల వరకు ఉండే పరిస్థితిని గతంలో ఎదుర్కొన్నామని చెబుతున్నారు. అదే పరిస్థితి కొనసాగుతుందని వాపోతున్నారు. దీని వల్ల రైతులు అన్ని విధాలా నష్టాలు చవిచూడాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.

మహారాజశ్రీ విజయవాడ VIIth అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జి వారి కోర్టులో

ఐఏ 409/2022 ఇన్ ఓ.యస్. 396/2016

బిట్వీన్:
మద్ది కనక సుభాషిణి వగైరాలు ...పిటీషనర్స్/వాదులు
ఎదిరి
మద్ది రమాదేవి వగైరాలు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు,
ఆర్6: బియ్యపు శ్రీనివాసులు తండ్రి కోటయ్య
ఆర్7: బియ్యపు @ సంకా కల్యాణి, భర్త రామకృష్ణ
ఆర్8: బియ్యపు అలేఖ్య తండ్రి బియ్యపు శ్రీనివాసులు
ఆర్9: బియ్యపు కార్తీక్ తండ్రి బియ్యపు శ్రీనివాసులు
All are R/o. డోర్ నెం.23-1-239/1, దేవతవారి వీధి, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పార్టీషన్ దావాలో బియ్యపు లక్ష్మీ గారికి వారసులుగా మిమ్ములను చేర్పించమని కోరుచూ పిటీషను దాఖలు చేసినందున మీ హాజరు నిమిత్తము ది.8-12-2023వ తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీకోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా: 8-12-2023

టి.ప్రభాకర రావు
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్, తెనాలి
సెల్ నెం.7396961972

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP 24/2019 IN O.S. 71/2017

నల్లబోతుల రామమూర్తి ...DHR
వర్సెస్
వద్దమాని నారాయణమ్మ ...JDR

JDR చిరునామా :
JDR) వద్దమాని నారాయణమ్మ భర్త వెంకటేశ్వర్లు, వయస్సు సుమారు 48 సంవత్సరాలు, హిందూ, గృహిణి, నివాసం ఇంటి నెంబర్ 8-59, గాంధీ బజార్, కంభం టౌన్ & మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ 523333

డిక్రీ హోల్డర్ ద్వారా వేలం కోసం దాఖలు చేసిన పై పిటిషన్లో, దరఖాస్తు దాఖలు చేయబడిందని మీకు తెలియజేయబడినది మరియు మీరు వ్యక్తిగతంగా లేదా న్యాయవాది ద్వారా సము చితంగా సూచించబడిన మరియు అన్ని మెటీరియల్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వగలరని కోర్టుకు హాజరు కావాలని దీని ద్వారా తెలియజేస్తున్నాము. వేలం పై పిటిషన్‌కు సంబంధించి వాయిదా 16వ తేదీ నవంబర్ నెల2023 సంవత్సరంలో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు నాటి వేలం పద్ధతులను నిర్ణయించడానికి ఏర్పాటు చేయబడింది లేనిచో మీపరోక్షమందు పిటిషను విమర్శించి తీర్మానించబడును.

// కోర్ట్ వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు

ఇట్లు,
శ్రీ షేక్ యాసిన్ బాషా
DHR తరపు అడ్వకేట్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా
సెల్ : 9346513649

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 53/2023

Between:-
గోరంట్ల మోహనరావు ....వాది
మరియు
మిన్నెకంటి ఆంజలి .... ప్రతివాది

To
మిన్నెకంటి అంజలి W/o లేటు శ్రీనివాసరావు మార్టూరు, మార్టూరు మండలం, బాపట్ల జిల్లా

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 21-11-2023 న ఉ 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లేని ఎడల మీ పరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడును

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది : 21-11-2023

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

దావా సమను

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 859/2019

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిప్రజెంటేడ్ బై బ్రాంచ్ మేనేజర్ అంజయ్య రోడ్డు బ్రాంచ్ ఒంగోలు.... వాది
వర్సేస్
యలమంచిలి శివకుమారి .... ప్రతివాది

To
యలమంచిలి శివకుమారి తండ్రి బాపూజీ చౌదరి, డోర్ : No : 37-1-188A,శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద, ఒంగోలు

యీనెంబరు వాది బ్యాంకు వారు మీరు వాది కి తీర్చ వలసిన బాకీని రాబట్టుకొనుటకు పై నంబర్ న దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తేదీ 24.11.2023 కి వాయిదా వేసినారు కనుక వాయిదా రోజున ఉదయం 10:30 నిమిషాలకు మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీకు గలఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది : 14-11-2023

ఇట్లు
R.V.S.భరద్వాజ
వాది తరపున అడ్వకేట్
ఒంగోలు

INSOLVENCY NOTICE

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IP No : 4/2022

Between:-
బత్తుల వెంకటేశ్వరరెడ్డి ....పిటీషనరు
మరియు
ఎనికపల్లి రామకోటేశ్వరరావు వగైరాలు ...రెస్పాండెంట్స్

To
R2
ఎనికపల్లి పద్మ @ పద్మావతి
W/o రామ కోటేశ్వరరావు కురప్పాలెం,
H/o నూతలపాడు. పర్చూరు మండలం,
బాపట్ల జిల్లా

పై నంబరు గల పిటిషనును మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజే యునది ఏమనగా ది. 22-11-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారిద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని ఎడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది : 22-11-2023

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

నోటీసు

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో:ఒంగోలు

Cr. IP. No.13/2023

కటారు మోహన్‌రాజు ... పిటిషనర్
V/s
గొట్టిపాటి చంద్రశేఖర్‌బాబు మరియు ఒకరు ... రెస్పాండెంట్స్.

To
మొదటి ప్రతివాది - (R1)
గొట్టిపాటి చంద్రశేఖర్,తండ్రి వీరయ్య,
వయస్సు 40 సంవత్సరాలు,హిందు, వ్యాపారం,
R/o దైవాలరావూరు గ్రామం(పోస్టు)
కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా,
పాత ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో శ్రీకోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు నీకు నోటీసు నిమిత్తం 22-12-2023 నకు వాయిదా వేసియున్నారు. కావున ఆరోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టులో నీవు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను లేనియడల నీపరోక్షమున తీర్మా నించబడునని తెలపటమైనది.

// కోర్ట్ వారి అనుమతి మేరకు //

ఇట్లు,
ఎం.సుకన్య
ఆర్.ప్రశాంత్.
అడ్వకేట్స్, ఒంగోలు.
సెల్ : 9247125145.

చెస్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

గ్రంథాలయంలో చెస్ పోటీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సంధర్భంగా యర్రగొండపాలెంలోని శాఖా గ్రంథాలయంలో బుధవారం చెస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సీనియర్స్ విభాగంలో గౌతమి కళాశాలలో ద్వితీయ ఇంటర్ చదువుతున్న చిట్టా శ్రీనివాసరెడ్డి మొదటి స్ధానం, గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ద్వితీయ ఇంటర్ చదువుతున్న దిలీప్ కుమార్ ద్వితీయ స్ధానం, ఆదిత కాలేజీలో ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎస్ హరితేజ తృతీయ స్ధానం సాధించారు. జూనియర్స్ విభాగంలో గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న అంజయ్య ప్రధమ స్ధానం, క్రిష్ణవేణి ఉన్నత పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న అబ్దుల్లా అజీజ్ ద్వితీయ స్ధానం, నలంద ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గోళ్ల మనోజ్ కుమార్ తృతీయ స్ధానం కైవసం చేసుకున్నారు. సాత్విక్, ప్రతాప్‌లు కన్సోలేషన్‌గా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రంధపాలకురాలు కటికల ఝాన్సీ, ఉపాధ్యాయులు ఎలిషా, విజయ్, ఉషా, నాగరాజు నాయక్, జ్యోతి, రవణ, అఖిం బాషా తదితరులు పాల్గొన్నారు.

మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి మార్కాపురం రూరల్

వైద్యం కోసం హాస్పిటల్‌కి వచ్చే మహిళా రోగుల పట్ల ఇంజక్షన్ వేసే క్రమంలో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ తన చరవాణిలో మహిళల చిత్రాలను చిత్రీకరిస్తూ పట్టుబడిన కాంపౌండర్ బొందిలి రామ్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు. వివరాల్లోకెళ్తే పట్టణంలోని ప్రియాంక లాడ్జ్ ఎదురుగా ఉన్న ఒక ప్రైవేటు వైద్యశాలలో కొన్ని సంవత్సరాల నుంచి కాంపౌండర్‌గా విధులు నిర్వహిస్తున్న వడ్డే బజారుకు చెందిన బొందిలి రామ్‌సింగ్ వైద్యశాలకు వచ్చే మహిళా రోగులకు ఇంజక్షన్ వేసే క్రమంలో రహస్యంగా తన చరవాణిలో మహిళలకు సంబంధించిన అసభ్యకర చిత్రాలను తీయడం మొదలుపెట్టాడు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం దోర్నాలకు చెందిన ఒక మహిళా పోలీసు తన తల్లిని తీసుకొని ఆ వైద్యశాలకు వెళ్లగా వైద్యుడి సూచన మేరకు కాంపౌండర్ రామ్ సింగ్ ఇంజక్షన్ వేస్తున్న క్రమంలో ఎప్పటిలాగే తన చరవాణిని బయటికి తీసి సదరు మహిళను వీడియో తీసేందుకు ప్రయత్నించగా మహిళా పోలీసు గుర్తించి వెంటనే ఘటన గురించి మార్కాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుపై సోమవారం కేసు నమోదు చేసిన పట్టణ ఎస్ఐ పి.కోటేశ్వరరావు బుధవారం నిందితున్ని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి నిందితుడికి రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు నిందితుడు బొందిలి రామ్‌సింగ్‌ను మార్కాపురం ఉపకారాగారానికి తరలించారు.

కండే మంగమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ కండే శ్రీనివాసరావు తల్లి మంగమ్మ చిరస్మరణీయురాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. కండే మంగమ్మ ఆదరణ స్తుతి కూడిక త్రోవగుంటలోని కండే శ్రీనివాసరావు స్వగహంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మంగమ్మ సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఆమె మృతి తీరని లోటని, కండే శ్రీనివాసరావు కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆమె చిత్రపటానికి మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, వైసిపి యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి, ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, మాజీ జడ్పీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు కార్పొరేటర్లు అంబటి



నివాళులర్పిస్తున్న ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని తదితరులు

ప్రసాదు, బెంగళూరు నరసయ్య, మాజీ కాయర్ బోర్డు సభ్యులు కెపిఎస్ రత్నరాజు, కట్టా గోపి, యడవల్లి సాంబయ్య, పిడిసిసి బ్యాంక్ సిఇఒ వై.ప్రకాష్ తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

అనారోగ్యంతో స్టాంప్ రైటర్ మృతి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

పావులూరిప్రకాశరావు

అనారోగ్యంతో స్టాంప్ రైటర్ పావులూరి ప్రకాశ్‌రావు (73) మృతి చెందారు. ప్రకాశ్‌రావుకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ప్రకాశ్‌రావు మృతితో బుధవారం సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని స్టాంప్ రైటర్లు విధులకు సెలవు ప్రకటించారు. దీంతో కార్యాలయంలో కార్యకలాపాలు నిలిచిపోయాయి. పలువురు ప్రముఖులు ప్రకాశ్‌రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

బ్యాంక్ వద్ద బారులు తీరిన విద్యార్థులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు విద్యా దీవెన పథకం ద్వారా నగదు (సాయం) అందిస్తుంది. అయితే విద్యార్థి, తల్లిదండ్రులు ఖాతాలను జాయింట్ అకౌంట్ చేసుకోవాలని నిబంధనతో రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేశారు. దీంతో యర్రగొండపాలెం మండలంలోని విద్యార్థులంతా యర్రగొండపాలెంలోని అన్ని బ్యాంక్‌ల వద్ద బుధవారం విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో బారులు తీశారు. బ్యాంకు సిబ్బంది సైతం ఒకేసారి ఎక్కువ మంది వస్తే తామేమి చేయలేమంటూ చెబుతుండడంతో గత్యంతరం లేక ఉదయం నుంచి బ్యాంకుల వద్దనే పడిగాపులు కాస్తున్నారు. కాగా విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం ఉన్న అకౌంట్‌లలో వేస్తే సరిపోతుంది కదా ఈ కొత్త జీవోలు ఎందుకు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న బీసీ నాయకులు

కుల గణన చేపట్టడం శుభపరిణామం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

రాష్ట్రంలో కుల గణన చేపట్టడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పచ్చ జెండా ఊపడం ఎంతో శుభపరిణామం బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎల్‌పి యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక బీసీ భవన్‌లో వివిధ కులాలకు చెందిన బీసీ మిత్రులు హాజరై తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో బీహార్‌లో జరిగిన కార్యక్రమంలో విజయవంతమైన తర్వాత బీసీ జనాభా సుమారు 64 శాతం ఉన్నదని బహిర్గతమైంది ఆ తర్వాత అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు కుల జన గణ మన చేపట్టడం ద్వారా ప్రతి ఒక్క కులం యొక్క శాతం ఎంతో లెక్కించే ప్రక్రియ దేశ ప్రజలందరూ స్వాగతిస్తున్నారన్నారు. అదే క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా కుల జనగణన చేపట్టడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, రంగస్వామి గౌడ్, పురుషోత్తం, చక్రపాణి, దూదేకుల ఆదాం సాహెబ్, గొట్టి పాడియ రజక శ్రీను, నాగార్జునగౌడ్, మండ్ల శ్రీనివాస్ వాల్మీకి, గజ్జ రమణగౌడ్, రంగారావుగౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, రంగారావు తదితరలు పాల్గొన్నారు.

సహకార పరపతి సంఘం వారోత్సవాలు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకంలోని త్రిపురాంతకం సహకార పరపతి సంఘం ఛైర్ పర్సన్ దగ్గుల వేణు గోపాలరెడ్డి అధ్యక్షతన పిడీసీసీ బ్యాంక్ వద్ద బుధవారం సమావేశం జరిగింది. మార్కాపురం ఎస్‌డిఎల్‌సిఒ అసిస్టెంట్ రిజిస్ట్రార్ దేవండ్ల బాలయ్య పాల్గొని మాట్లాడుతూ బ్యాంక్ పరిధిలో ఇప్పటి వరకు రూ.11కోట్లు రుణాలు ఇచ్చామని తెలిపారు. రైతులకు మరిన్ని సేవలు అందిస్తామని రైతులు బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలలోని రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు క్షేత్ర పర్యటన ద్వారా విజ్ఞానం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

బ్యాంకు కార్యకలాపాలు చూపిస్తున్న దృశ్యం

విద్యార్థులకు క్షేత్ర పర్యటన ద్వారా విజ్ఞానం పెరుగుతుందని ఎంఈవో పి ఆంజనేయులు తెలిపారు. బుధవారం వాదంపల్లి గ్రామంలోని ఎంపీయూపి పాఠశాలకు చెందిన విద్యార్థులు క్షేత్ర పర్యటనలలో భాగంగా యర్రగొండపాలెంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి వాటి విధి విధానాలను తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇలా చేయడం మూలంగా విజ్ఞానంతో పాటు మంచి అనుభూతి, ఆనందం కలుగతుందని చెప్పారు. పోలీస్ స్టేషన్, తహసిల్దార్ కార్యాలయం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎంపిడివో ఆఫీసు, అగ్నిమాపక కేంద్ర కార్యాలయము, మండల విద్యా వనరుల కేంద్రాలను విద్యార్థులు సందర్శించినట్లు తెలిపారు. ఎస్ఐ జి కోటయ్య, తహశిల్దార్ రవీంద్రారెడ్డి, ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్, ఎస్‌బిఐ మేనేజర్ నాగరాజు, ఎంఈఓలు ఆంజనేయులు, మల్లు నాయక్‌లు విద్యార్థులకు ప్రభుత్వ కార్యాలయాల గురించి, వాటి ప్రాధాన్యత, ఆవశ్యకత గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు ఆంజనేయులు, మల్లు నాయక్, సర్పంచ్ పబ్బిశెట్టి మంజులా శ్రీను, పిఎంసి ఛైర్మన్ చెన్నకేశవులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఉపాధ్యాయులు అల్లూరి శ్రీను, రాజేంద్రప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓట్ల నమోదులో అక్రమాలకు తావివ్వొద్దు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో ఓటరు వెరిఫికేషన్‌పై సహాయ ఎన్నికల అధికారి, తహశిల్దార్ కె రవీంద్రారెడ్డి బుధవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఓటు నమోదులో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జీరో (0) ఇంటి నెంబర్‌తో ఉన్న ఓట్లను వెరిఫికేషన్ చేశామని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా ఓటు నమోదు చేసుకోవడంలో అవగాహన లేక ఈ విధంగా ఓటు నమోదు చేసుకున్నారని తెలిపారు. వాటన్నింటినీ క్రమబద్ధీకరించామన్నారు. డిసెంబర్ 6వ తేదీ వరకు ఓటు నమోదు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఒంగోలు సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు చెవుల అంజయ్య, బిఎస్పీ నాయకులు ప్రసాద్, బిజెపి నాయకులు సింగా ప్రసాద్, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవీంద్రారెడ్డి

'దిశా' యాప్‌పై అవగాహన తప్పనిసరి

ప్రజాశక్తి మార్కాపురం రూరల్

దిశయాప్ మహిళల భద్రతకు రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని మార్కాపురం పట్టణ ఎస్ఐ పి కోటేశ్వరరావు తెలిపారు. బుధవారం పట్టణంలోని పలు కూడలిలో మహిళలకు దిశ యాప్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మహిళా పోలీసులు కలిసి మహిళలు, యువతకు దిశాయాప్‌పై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ దిశ యాప్ ఆవశ్యకతను వివరించారు. స్మార్ట్ ఫోన్స్‌లో యాప్ రిజిస్ట్రేషన్ చేయించి ఆపద సమయంలో దిశాకు ఎస్ఓఎస్ బటన్ ఉపయోగించి తక్షణమే పోలీసుల సహాయం ఎలా పొందాలో మహిళల రక్షణ కోసం దిశా యాప్ విశిష్టతపై అవగాహన కల్పించారు. ఒంటరిగా ఆటోలు, ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు ట్రాక్ మై ట్రావెల్ అను ఆప్షన్ వినియోగించుకుంటే వారు వెళ్లే రూట్‌ను ట్రాక్ చేస్తామన్నారు. ఈ వాహనం సరైన మార్గంలో వెళ్లని పక్షంలో వెంటనే సంబంధిత ప్రాంత పోలీసులను అప్రమత్తం చేస్తుందని తెలియజేశారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరితో ఈ దిశా యాప్ డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకుని ఆపద సమయంలో వినియోగించుకునేలా మహిళలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సచివాల మహిళా పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

దిశా యాప్‌పై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

యర్రగొండపాలెం : దిశ యాప్ మహిళల భద్రతకు, రక్షణకు ఎంతగానో ఉప యోగపడుతుందని ఎస్ఐ జి కోటయ్య తెలిపారు. బుధవారం యర్రగొండపాలెంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు దిశ యాప్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మహిళా పోలీసులు కలిసి మహిళలు, యువతకు దిశా యాప్‌పై విస్తతంగా అవగాహన కల్పిస్తూ దిశ యాప్ ఆవశ్యకతను వివరించారు. స్మార్ట్ ఫోన్స్‌లో యాప్ రిజిస్ట్రేషన్ చేయించి ఆపద సమయంలో దిశాకు ఎస్ఓఎస్ బటన్ ఉపయోగించి తక్షణమే పోలీసుల సహాయం ఎలా పొందాలో మహిళల రక్షణ కోసం దిశా యాప్ విశిష్టతపై అవగాహన కల్పించారు. ఒంటరిగా ఆటోలు, ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు ట్రాక్ మై ట్రావెల్ అను ఆప్షన్ వినియోగించుకుంటే వారు వెళ్లే రూట్‌ను ట్రాక్ చేస్తామన్నారు. ఈ వాహనం సరైన మార్గంలో వెళ్లని పక్షంలో వెంటనే సంబంధిత ప్రాంత పోలీసులను అప్రమత్తం చేస్తుందని తెలియజేశారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరితో ఈ దిశా యాప్ డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకుని ఆపద సమయంలో వినియోగించుకునేలా మహిళలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఫిర్యాదు చేస్తున్న నరేంద్రవర్మ

అవకతవకలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి - బాపట్ల

కొత్త ఓటర్ల జాబితాలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ కలెక్టర్ రంజిత్ బాషాకు బుధవారం ఫిర్యాదు చేశారు. సవరించిన ఓటర్ల జాబితాలో సుమారుగా 2వేలకు పైగా మరణించిన ఓటర్ల పేర్లు ఉన్నాయని తెలిపారు. మరో 2వేలకుపైగా తప్పుడు ఓట్లు, జీరో డోర్ నెంబరుపై ఉన్న ఓట్లు, ఒకే ఇంటి నెంబరుపై 10కంటే ఎక్కువ ఉన్న ఓట్లు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలోని అవకవతవకలపై తక్షణమే విచారణ జరిపించి ఓటర్ల జాబితాను సరిచేయాలని కోరారు. వర్మతో పాటు టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఫరీద్ మస్తాన్ ఉన్నారు.

ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహిస్తున్న ఆరుంబాక గ్రామస్తులు

ఎడ్ల బండ్ల పోటీలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని ఆరుంబాక గ్రామంలో మండల స్థాయి ఎద్దుల బండ్ల పోటీలను బుధవారం నిర్వహించారు. పోటీల్లో 12జాతల ఎద్దులు పాల్గొన్నాయి. రాంబట్లపాలెం పంచాయతీ పరిధిలోని పగడంవారిపాలెం జతకు ప్రథమ బహుమతి రూ.18116లు, రాజోలు పంచాయతీ తాతవారిపాలెంకి చెందిన జత ద్వితీయ బహుమతి రూ.15116లు కైవసం చేసుకున్నాయి. మొత్తం ఎనిమిది నగదు బహుమతులతోపాటు జ్ఞాపికలు అందజేశారు.

బాల్యవివాహాలపై సదస్సులో హెచ్ఎం విజయభాస్కరరెడ్డి

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి - కర్లపాలెం

చిన్న వయసులో వివాహం చేయరాదని, అలా చేయడం వలన మాతృ, శిశు మరణాలు ఎక్కువగా జరుగుతాయని ఎంవి రాజుపాలెం హై స్కూల్ హెచ్ఎం విజయ భాస్కరరెడ్డి అన్నారు. స్కూల్ నందు బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆడపిల్లకు 18సంవత్సరాలు, మగ పిల్లవాడికి 21సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం జరిపించాలని అన్నారు. చిన్న వయసులో వివాహం చేయడం వలన జరిగే అనర్థాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసిపిఎస్ సభ్యులు పురుషోత్తం, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

గుండెపోటుతో టిఎ మృతి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

గుండె పోటుతో మండల ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ ఎన్ సుధాకర్ (43) మృతి చెందారు. రోజూ లాగే ఆఫీసుకు వచ్చిన సుధాకర్ బయట మెట్ల మీద కూర్చొని ఆయాసంగా ఉందని బాధపడుతున్నాడు. దివ్యాంగుడైన సుధాకర్ ఒక్క సారిగా కుప్పకూలిపోయాడు. గమనించిన సిబ్బంది ఆటోను పిలిపించి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో తుదిశ్వాస విడిచాడు. జె పంగులూరు మండలం చందలూరుకు చెందిన సుధాకర్‌కు తల్లి ఉంది. మృతదేహాన్ని ఎపిఒ ఎస్ రేణుక, సిబ్బంది సందర్శించి నివాళులర్పించారు.

సుధాకర్ (43)

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు..

బాపట్ల డిఆర్‌వో పి వెంకట రమణ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు విస్తృతంగా చర్యలు చేపడుతున్నట్లు డిఆర్‌ఒ పి వెంకట రమణ తెలిపారు. జిల్లాలో జరుగుతున్న సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితా గురించి డిఆర్‌ఒ ప్రజాశక్తికి వివరించారు. జిల్లాలో ఓటర్ల నమోదు కార్యక్రమం వేగంగా జరుగుతుందని అన్నారు. ఓటర్ల సవరణ జాబితాలో భాగంగా ఫారం6, ఫారం7, ఫారం8 ధరఖాస్తులు జిల్లాలో ఒక లక్ష 30వేల 656వరకు వచ్చాయని అన్నారు. ఇందులో ఇప్పటివరకు 95,897దరఖాస్తులు విచారణ పూర్తి చేసి వివరాలన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేశామని అన్నారు. మిగిలిన 18,647 దరఖాస్తులపై విచారణ పూర్తి చేసి ఆన్‌లైన్‌లో పొందు పరవాల్సి ఉందని అన్నారు. జిల్లాలో ఓటర్ కార్డులు, ఆధార్ సీడింగ్ 95 శాతం పూర్తియిందని అన్నారు.

డిఆర్‌ఒ వెంకటరమణ

18సంవత్సరాల వయస్సు నిండిన వారంతా ఓటు కోసం ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఓటర్ల నమోదు కోసం జిల్లాలో ప్రత్యేకంగ అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు డిఆర్‌ఒ చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల చివరి రోజు వరకు ఓటు హక్కు కల్పించనున్నట్లు చెప్పారు. అనుబంధ ఓటర్ల జాబితాను చివరిగా ప్రచురిస్తామని అన్నారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులు, ట్రాన్స్‌జెండర్లు, విభిన్న ప్రతిభావంతులు, ఒక చోట స్థిరనివాసం ఉండకుండా వలసలు వెళ్ళేవారిని గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందుకోసం అవసరమైన వారికి ఆధార్ కార్డులు కూడా జారీచేస్తామని అన్నారు. నూతన ఓటర్ల నమోదు ప్రక్రియపై అవగాహన, చైతన్య కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామని అన్నారు. బిఎల్‌ఓలు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. విధులకు గైర్హాజరైతే సదరు బిఎల్‌ఓలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ఓటర్ల నమోదుకు అన్ని వర్గాల వారు సహకరించాలని డిఆర్‌ఒ కోరారు. ఓటర్ల నమోదు ప్రక్రియ జిల్లాలో వేగంగా పారదర్శకతతో కొనసాగుతుందని అన్నారు. ఈవిఎం, వివిప్యాట్స్, కంట్రోల్ యూనిట్ యంత్రాల మొదటి దశ పరిశీలన ప్రక్రియ పూర్తి అయిందని అన్నారు.

స్పందనతో సత్వర పరిష్కారం

కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ప్రజా సమస్యల పరిష్కారానికి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని అన్ని మండలాల్లో నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని కలెక్టర్ పి రంజిత్ భాష అన్నారు. జగనన్నకు చెబుతాం స్పందన కార్యక్రమాన్ని బుధవారం మండలంలో నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజా వినతులు స్వీకరించారు. మొత్తం 66దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిని వెంటనే సాధ్యాల మేరకు పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఆర్డీఓ హేల షారోన్, జిల్లా అధికారులు, ఎంపిపి రత్నప్రసాద్, వైస్ ఎంపిపి పైనం రంగారెడ్డి, డిఎల్‌పిఒ తాత శివశంకరరావు, ఇంచార్జ్ ఎంపిడిఒ నాగలక్ష్మి, తహశీల్దారు బి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు విజయబాబు, సురేష్, మురళి పాల్గొన్నారు.

జగనన్న స్పందనలో అర్జీలు తీసుకుంటున్న కలెక్టర్

అంబేద్కర్ విగ్రహం తొలగించ వద్దంటున్న నేతలు

అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించొద్దు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

జాతీయ రహదారి వెంబడి ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించవద్దని దళిత సంఘాల నాయకులు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం జరిగిన జగన్ అన్నకు చెబుదాం స్పందనలో పలువురు దళిత సంఘాల నాయకులు విగ్రహాన్ని యధా స్థానంలో ఉంచాలని కలెక్టర్‌ను కోరారు. జాతీయ రహదారి నిర్మాణ సంస్థ, అధికారులు నిబంధనలకు విరుద్ధంగా తొలగించే లా చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు హైకోర్టులో రిట్ దాఖలు చేయగా జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రేపల్లె ఆర్డీవో ఆధ్వర్యంలో కమిటీ నియమించామని తెలిపారు. కమిటీ నియమ నిబంధనలను అనుసరించి విగ్రహానికి సంబంధించి నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జాలాది బుజ్జి, సుబ్బయ్య, లాజరు, సురేష్, ప్రభాకరరావు, త్యాగయ్య, జై భీమ్ జిల్లా అధ్యక్షులు దోవా రమేష్ రాంజీ, గురిందపల్లి సిద్ధార్థ పాల్గొన్నారు.

సంక్షేమ ప్రచారంలో మంత్రి నాగార్జున

ఇంటింటికీ కరపత్రాలు పంచుతున్న మంత్రి నాగార్జున

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక అద్దేపల్లి ఇస్లాంపేటలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున బుధవారం పర్యటించారు. ఈ రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలనే నినాదంతో ఇంటింటికి తిరిగి ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరించారు. జగన్‌వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి డివి లలిత కుమారి, జెడ్పిటిసి తిరివిదుల ఉదయ భాస్కరి, సర్పంచ్ ద్వారా రవికిరణ్మయి, కో ఆప్షన్ సభ్యులు సలీం, మండల ఉపాధ్యక్షులు కె పిచ్చయ్యశాస్త్రి, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు, చెన్నయ్య, ఇస్మాయిల్, వైసిపి కన్వీనర్ మూర్త శ్రీనివాసరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : ఐలవరం సచివాలయం1 పరిధిలో ఇప్పటివరకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఎంపిపి డివి లలితకుమారి ఆవిష్కరించారు. కార్యదర్శి గోలి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి తిరువీదుల ఉదయ భాస్కరి, సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ కర జయశ్రీ, వైసిపి కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు కె పిచ్చయ్యశాస్త్రి, పిఏపిఆర్ ఉహారాణి, నాయకులు నాగమల్లేశ్వరరావు, బాలాజీ, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

కారంచేడు : మండలంలోని స్వర్ణ పంచాయతీలో గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో రూ.4.69కోట్లతో సంక్షేమ పథకాలు, వివిధ రకాల అభివృద్ధి పనులు చేసినట్లు అధికారులు తెలిపారు. ఏపీ వై నీడ్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎంపిడిఒ లక్ష్మీనారాయణ అభివృద్ధి కార్యక్రమాలు వివరించే బోర్డును, బ్రోచర్ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓఆర్డి ఆర్ రమేష్ బాబు, ఎపిఒ ప్రదీప్ కుమార్, స్వర్ణ సర్పంచి ఎం మధుసూదనరావు, పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిజాంపట్నం : ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నిజమైన నాయకుడు సిఎం జగన్మోహన్ రెడ్డి అని మండల ఉపాధ్యక్షుడు ఉన్నవ చంటి అన్నారు. 4వ సచివాలయంలో జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి నిర్వహించారు. వైసిపి జెండా ఆవిష్కరించి, అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్టికను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపిటిసి నాజర్ ఖాన్, ఉప సర్పంచ్ మోపిదేవి మార్కండేయులు, పంచాయతీ సెక్రెటరీ అజయ్ కుమార్, సున్నంపూడి అక్కేశ్వరరావు, బొమ్మిడి వెంకటేశ్వరరావు, పేర్ల మోహనరావు పాల్గొన్నారు.

యద్దనపూడి : తనుబొద్దివారిపాలెం సచివాలయం నందు బుధవారం లబ్దిదారులకు అందించిన సంక్షేమ నగదు వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కృష్ణ కుమారి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న పథకాల వివరాలు తెలుసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రతేక అధికారి మోహన్ రావు, ఇఒఆర్డి శ్రీనివాసరావు, విఆర్‌ఒ వలేరు రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, సర్పంచ్ అన్నపూర్ణమ్మ, నాయకులు మువ్వ రాంబాబు, జి వెంకటరావు, వీరా రెడ్డి, బసివిరెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న నిజాంపట్నం ఉపాధ్యక్షులు చంటి

జెండా ఊపి ప్రారంభిస్తున్న సిపిఎం కార్యదర్శి తంగిరాల

తరలివెళ్లిన సిపిఎం కార్యకర్తలు

ప్రజాశక్తి - అద్దంకి

సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం చలో విజయవాడ ప్రజా రక్షణ సమరభేరి బహిరంగ సభకు అద్దంకి నుండి అధిక సంఖ్యలో సిపిఎం కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్ర రాష్ట్రానికి చేసిన అన్యాయాన్ని ప్రజలకు వివరించేందుకు సిపిఎం ఆధ్వర్యంలో గత నెల 30నుండి రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల నుండి బస్సు యాత్రలు నిర్వహించింది. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజా రక్షణ బేరి పేరుతో సభలు, సమావేశాలు నిర్వహించారు. ముగింపుగా చలో విజయవాడ గొప్ప బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై ధ్వజమెత్తారు. ఈ బహిరంగ సభకు అద్దంకి సుందరయ్య భవనం నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
గురువారం 16 నవంబర్ 2023

ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఏర్పాటులో

యువత పాత్ర కీలకం : కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజాస్వామ్య ప్రభుత్వాలను ఏర్పాటు చేయటంలో యువతే కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. అందుకోసం అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవటానికి క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉండాలో ప్రజలే నిర్ణయించుకోవటానికి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతుంటాయన్నారు. 18 ఏళ్లు నిండిన వారు వచ్చే ఏడాది జరిగే ఎన్నికలలో ఓటు వేయబోతున్నారన్నారు. 18 ఏళ్లు నిండినా ఇప్పటికీ ఓటరుగా నమోదు చేసుకోనివారు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పాలకులుగా ఎవరు ఉండాలో నిర్ణయించే అధికారం ఓటర్లకు రాజ్యాంగం కల్పించటంతో సమాజంలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తూ ఉండాలన్నారు. తమ పరిసర ప్రాంతాలలో ఇప్పటికే ఓటర్లు నమోదు చేసుకోని అర్హులు ఉంటే వారికి కూడా ఈ విషయాలను తెలియజేయాలన్నారు. 18 ఏళ్లు పూర్తి కాబోతున్న వారు కూడా ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. విద్యార్థులందరూ ఓటర్లుగా నమోదు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కళాశాల యాజమాన్యం కూడా ఈ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ వైవి.హనుమంతరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవటానికి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావటంతో పాటు ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్‌డిఓ విశ్వేశ్వరరావు, తహశీల్దారు మురళి, కళాశాల వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్ కుమార్

రసీదులు అందజేస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

ఈక్రాప్ నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

రైతులు సాగు చేసిన ప్రతి పంటకు ఈక్రాప్ నమోదు చేయించు కోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని పోతవరం రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం సందర్శిచి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు, విత్తనాలు రైతు భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు త్వరలో పురుగు మందులు కూడా రైతులకు అందజేస్తారని తెలిపారు. ఈక్రాప్ నమోదు చేయించుకుంటే పంట నష్టం జరిగినప్పుడు నష్ట పరిహారం, ఉచిత పంటల బీమా పథకం పొందవచ్చునని తెలిపారు. పిఎం కిసాన్ సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.2 వేల వంతున జమ అవుతాయన్నారు. అనంతరం ఖరీఫ్‌లో ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులకు రసీదులు అందజేశారు. అదే విధంగా 40శాతం రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్‌బాబు, స్థానిక ఎఒ పి. వెంకటరావు రైతు భరోసా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కృష్ణారెడ్డి

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం కొత్తకోట గ్రామానికి కోనూరు రాఘవరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అందులో భాగంగా మృతుడి కుటుంబ సభ్యులను వైసిపి వాణిజ్య విభాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజశేఖర్ ,మధు, వైసిపి నాయకులు కాట్రగడ్డ శ్రీనివాసరావు,మద్దిసాని నాగేశ్వరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

'ఆలూరి'లో వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలులోని ఆలూరి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని వాత్సల్య హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ ఎవి.సుందరరావు ప్రారంభించారు. ఈ క్యాంపులో సుమారు 350 మంది పేషెంట్స్ చిత కన్సల్టేషన్ పొందారని, ఇసిజి, రక్తపరీక్షలు, ఎక్స్, అల్ట్రాసౌండ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమ తెలిపారు. ఈ వైద్యశిబిరంలో న్యూరో సర్జరీ విభాగంలో డాక్టర్ ఎవి.సుందరరావు, ఆప్తమాలజీ డాక్టర్ బాలసుమన్, ఆర్థోపెడిక్ డాక్టర్ రవి, జనరల్ మెడిసిన్ డాక్టర్ వెంకట్, గైనకాలజీ డాక్టర్ అనసూయ, ఇఎన్‌టి డాక్టర్ సాయిప్రసాద్ పాల్గొన్నారు. పేషెంట్లకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ క్యాంపులో పాల్గొన్న ప్రతి పేషంట్, వారి కుటుంబసభ్యులకు ఉపయోగపడే విధంగా డాక్టర్ మన్నం శింగయ్య మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత హెల్త్ కార్డులు అందజేశారు. ఈ కార్డులో 365 రోజులు హాస్పిటల్‌లో ఏ డాక్టర్ వద్దకైనా ఒపి ఉచితమన్నారు. లాబొరేటరీ 20 శాతం, హాస్పిటల్లో అడ్మిట్ అయిన వారికి 15 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. డాక్టర్ ఎవి. సుందరరావు మాట్లాడుతూ హాస్పిటల్ని అత్యుత్తమ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో పనిచేస్తున్నామన్నారు. క్రిటికల్ కేర్ సేవలతో పాటు ఎమర్జెన్సీ విభాగం పటిష్టంగా ఉందన్నారు. ఈ సేవలను ప్రకాశం జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. రిహబిలేషన్ సెంటర్‌ను, పెరాలసిస్ పేషెంట్స్, యాక్సిడెంట్, ట్రామా కేసులకు ఉపయోగపడే విధంగా అత్యుత్తమ వైద్య పరికరాలతో, నిష్ణాతులైన ఫిజియోథెరపి వైద్యుల ద్వారా రిహాబిలిటేషన్ సెంటర్‌ను నెల లోపు ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా రూ.1.6 లక్షలు గల జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీ కేవలం రూ.95 వేలకే జాన్సన్ అండ్ జాన్సన్ ఇంప్లాట్స్ అందిస్తున్నామని మూర్తి సాతులూరి తెలిపారు. ప్రకాశం జిల్లాలో మొట్టమొదటి స్పెయిన్ అండ్ న్యూరోసర్జర్ డాక్టర్ సుందరరావు 2004 నుంచి సేవలు అందిస్తూ అనేక రకాల యాక్సిడెంట్ కేసులు, స్పెయిన్ సర్జరీలు చేశారని, వారు ఆలూరి హాస్పిటల్‌లో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిగణేష్, డాక్టర్ వెంకట్, మార్కెటింగ్ మేనేజర్ గోపి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ సుందరరావు

మహిళా సాధికారతే లక్ష్యం : బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

మహిళాసాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. స్థానిక కొత్త కుమ్మరిపాలెం సెంటర్‌లో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సారధ్యంలో మహిళా సంక్షేమానికి పలు పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగడం ద్వారా సాధికారిత సాధించవచ్చున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ప్రతి మహిళ తమ కుటుంబాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దు కోవాలన్నారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చల్లా అంకులు,వైస్ చైర్మన్ బి. వెంకటరెడ్డి, కౌన్సిలర్లు మేకల సులోచన, ఎ. రామబ్రహ్మం, తప్పెట బాబూరావు, మంచా హరికృష్ణ, సుబ్రహ్మణ్యం, అయ్యపురెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ ఎస్‌కె. ఫజులుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ చేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

అన్నదానాన్ని ప్రారంభిస్తున్న వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి

అన్నదానం ప్రారంభం

ప్రజాశక్తి-చీమకుర్తి

బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అయ్యప్ప, శివయ్య, భవానీ మాలలు ధరించిన దీక్షాపరులకు నిత్య అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక బూచేపల్లి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఇరవై ఐదేళ్లుగా తమ ట్రస్టు ఆధ్వర్యంలో దీక్షా పరులకు నిత్య అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి 10వరకు నిత్యాన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీక్షా పరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బి.వెంకటరెడ్డి, కౌన్సిలర్లు భీమన వెంకటరావు, ఎ.రామబ్రహ్మం, గోపురపు చంద్ర,బడే అయ్యపురెడ్డి ,కె,సుబ్బారెడ్డి,కె.లక్ష్మారెడ్డి,సూర్యగ్రానైట్ మేనేజర్ శ్రీనివాసరావు, మంచాహరికృష్ణ పాల్గొన్నారు.

సాంబశివరావుకు బంగారు పతకం

ప్రజాశక్తి-కొండపి

విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో తమ విద్యార్థి బంగారు పతకం సాధించిన కొండపి ప్రభుత్వ జూనియర్ ప్రిన్సిపల్ ఎ.వెంకటేశ్వర్లు తెలిపారు. తమ కళాశాలలో సీనియర్ ఇంటర్ విభాగంలో ఎంపిసి చదువుతున్న మేడిద సాంబశివరావు బంగారు పతకం సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివరావుకు బుధవారం అభినందన సభ నిర్వహించారు. సభలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. తమ విద్యార్థికి బంగారు పతకం రావడంతో ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్ డిఎఫ్ఒగా వేణు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల సబ్ డిఎఫ్ఒగా ఆత్మకూరి వేణు బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయన మార్కాపురం ఎఫ్ ఆర్ఒగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై సబ్ డిఎఫ్ఒగా ఇక్కడ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సబ్ డిఎఫ్ఒను అటవీ శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

దరఖాస్తులు చేసుకోవాలి

పజాశక్తి-దర్శి

ప్రధానమంత్రి విశ్వకర్మ కౌసల్య యోజన పథకానికి ఆన్‌లైన్‌లో 50 రకాల చేతి వృత్తుల వారు దరఖాస్తు చేసుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసచారి తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన 18 రకాల సాంప్రదాయ కుల చేతి వృత్తి దారులందరూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కోరారు. అర్హులకు లక్ష రూపాయలు చొప్పున రుణాలు మంజూరు అవుతాయని తెలిపారు. 18 నెలలో రుణాలు చెల్లిస్తే మళ్లీ రుణం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామేశ్వరాచారి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, వీరాంజనేయులు, విశ్వరూపాచారి తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు రాక.. నిర్మాణం పూర్తి కాక..

- అసంపూర్తిగా గృహ నిర్మాణాలు
- ఏళ్ల తరబడి రాని బిల్లులు
- పెరిగిన అప్పులు
- ఆందోళనలో పేదలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గత టిడిపి ప్రభుత్వ హయాంలో పేదలకు గృహలు మంజూరయ్యాయి. కొందరు పాత ఇళ్ల స్థానాల్లో కొత్తవి నిర్మించుకున్నారు. మరి కొందరు ఖాళీ స్థలాల్లో గృహ నిర్మాణాలు ప్రారంభించారు. ఒక్కొక్క ఇంటికి రూ.1.50 లక్షల చొప్పున చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొందరు గృహ నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేసుకున్నారు. మరి కొందరు పునాదులు, శ్లాబ్ స్థాయి వరకూ నిర్మించి వదిలేశారు. గృహ నిర్మాణాలు ప్రారంభించిన కొందరికి రూ.1 చొప్పున ఖాతాల్లో జమ అయ్యింది. మిగతా మొత్తాలు కూడా అందుతాయని భావించినప్పటికీ నేటికీ నిరాశే మిగిలింది.

అప్పులు చేసి పనులు ప్రారంభం..

గృహాలు మంజూరు కావడంతో సంబరపడి చాలా మంది లబ్ధిదారులు అప్పులు చేసి పనులు చేపట్టారు. నేటికీ బిల్లులు రాలేదు. కొందరు నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. మరికొందరు బిల్లులు కోసం ఎదురు చూస్తూ మధ్యలోనే పనులు నిలుపుదల యర్రగొండపాలెం మండలంలో 955, త్రిపురాంతకంలో 792, పుల్లలచెరువులో 901, పెద్దారవీడులో 481, పెద్దదోర్నాలలో 640 చొప్పున మొత్తం 3,769 గృహాలు మంజూరయ్యాయి. అందులో కొన్ని పూర్తయ్యాయి. మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. అసంపూర్తి ఉన్న గృహాలు దిష్టి బొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. జగనన్న కాలనీలకు ఇస్తున్న ప్రాధాన్యత తమ గృహాలకు కూడా ఇచ్చి నిధులు కేటాయించి మోక్షం కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

అసంపూర్తిగా నిలిచిన గృహ నిర్మాణం

ఇదీ పరిస్థితి..

టిడిపి ప్రభుత్వ హయాంలో ఎన్‌టిఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం బోర్డులు ఏర్పాటు చేశారు. తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ బోర్డుల స్థానంలో వైఎస్ ఆర్ గృహ నిర్మాణ పథకం బోర్డులను ఏర్పాటు చేయించింది. బోర్డులు మారాయే తప్ప బిల్లులు మాత్రం చెల్లించక పోవడంతో లబ్ధిదారులకు ఎదురుచూపులే మిగిలాయి. అప్పులు రెట్టింపు అయ్యాయి.

మా చేతిలో ఏం లేదు

సురేష్ బాబు, హౌసింగ్ డిఇ, యర్రగొండపాలెం

2016-17 నుంచి నియోజక వర్గానికి పలు విడతల్లో పక్కా గృహాలు మంజూరయ్యాయి. నిర్మాణ పనులు ప్రారంభించిన కొన్ని గృహాలకు కొంత మొత్తాలను ప్రభుత్వం జమ చేసింది. మిగతా బిల్లులు జమ కావడం లేదు. కొంత మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.1 మాత్రమే జమ చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కలిపి 3,769 పక్కా గృహాలకు సంబంధించిన బిల్లులు పెట్టడానికి ప్రభుత్వ అవకాశం ఇవ్వలేదు. అవకాశం ఇస్తే ప్రతిపాదనలు పంపిస్తాం. అంత వరకు ఏం చేయలేం. మా చేతిలో ఏం లేదు.

అప్పులు రెట్టింపు అయ్యాయి

తాటి నాగేశ్వరరావు, మిల్లంపల్లి

గత ప్రభుత్వ హయాంలో పక్కా గృహం మంజూరైంది. బిల్లులు వస్తాయని అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నాం. శ్లాబు కూడా వేశాం. బేస్‌మట్టం బిల్లు మాత్రమే వచ్చింది. మిగతా బిల్లులు రాలేదు. ఇంటి నిర్మాణానికి రూ. మూడు లక్షలు ఖర్చు చేశాం. వడ్డీలతో రూ. మూడు లక్షలు కాస్తా రూ. ఆరు లక్షలకు చేరింది. ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోతే ఇల్లు అమ్మి అప్పులు కట్టాల్సి వస్తోంది.

నిరాశే మిగిలింది

పాలువాయి శకుంతల, వేగినాటి కోటయ్య నగర్

గత ప్రభుత్వ హయాంలో పక్కా గృహం మంజూరు చేశారు. దీంతో సంబరపడ్డాం. గృహం నిర్మించుకుంటే హాయిగా ఉండొచ్చని అనుకున్నాం. రూ.5 లక్షల మేర అప్పులు చేసి నిర్మాణ పనులు చేపట్టాం. శ్లాబ్ వరకు పనులు పూర్తి చేశాం. ఇప్పటి వరకూ బిల్లులు చెల్లించలేదు. మా బ్యాంకు ఖాతాలో రూ.1 మాత్రమే జమ చేశారు. పనులు చేపట్టడానికి డబ్బులు లేకపోవడంతో మధ్యలో గృహనిర్మాణం విడిచిపెట్టాం. అధికారులు వచ్చి పక్కా గృహాన్ని పరిశీలించి బోర్డులు మార్చారే తప్ప బిల్లులు చెల్లించకపోవడంతో నిరాశే మిగిలింది

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి : సర్పంచి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పెద్దదోర్నాల సర్పంచి చిత్తూరి హారిక అన్నారు. దోర్నాల-4 సచివాలయం పరిధిలోని ఐనముక్కల గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ ఇప్పటి వరకు నాలుగో సచివాలయం పరిధిలో రూ.27 కోట్ల 18 లక్షల 54 వేల మేర ప్రజలకు లబ్ధి చేకూరినట్లు తెలిపారు. రాష్ట్రం మరింత అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రిగా తిరిగి జగనన్నను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతం వైఎస్ఆర్ విగ్రహం వరకూ ర్యాలీగా వెళ్లి అక్కడ పార్టీ జెండాను ఆవిష్కరించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, వైస్ ఎంపిపి దర్శనం నాగయ్య, ఉప సర్పంచి రసూల్, మైనార్టీ నాయకులు మజీద్, వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, వైసిపి నాయకులు గుమ్మా యల్లేష్ యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు, యోగిరెడ్డి, వెంకటేశ్వర్లరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లికార్జునరెడ్డి, సచివాలయ సిబ్బంది, గృహ సారథులు పాల్గొన్నారు.

ఇసుక వేలం

ప్రజాశక్తి-పొదిలి

మండల పరిధిలోని ఏలూరు గ్రామ పంచాయతీలో ఇసుక వేలం ద్వారా రూ.87,000 ఆదాయం సమకూరినట్లు తహశీల్దారు అశోక్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఏలూరు గ్రామ సచివాలయం వద్ద బుధవారం ఇసుక వేలం నిర్వహించారు. గతంలో టిసల్లూరు గ్రామంలో పట్టుబడ్డ 30 టన్నుల ఇసుకను అదే గ్రామానికి చెందిన రావి దుర్గారావు రూ.15 వేలకు పాటపాడినట్లు తెలిపారు. యేలూరు గ్రామంలో పట్టుబడిన 150 టన్నుల ఇసుకను అదే గ్రామానికి చెందిన ధర్నాసి శ్రీను రూ.72 వేలకు పాడినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకట సైదులు, విఆర్ఒ మురళి, పంచాయతీ కార్యదర్శి రాకేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలి

ఎపి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి

ప్రజాశక్తి-కొండపి

విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి తెలిపారు. స్థానిక గురుకుల పాఠశాలలో జాతీయ బాలల హక్కుల దినోత్సవ వారోత్సవాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో బత్తుల పద్మావతి మాట్లాడుతూ బాలల న్యాయ రక్షణ సంరక్షణ చట్టం- 2015, బాలల వివాహ నిషేధ చట్టం-2006, భారత రాజ్యాంగంలోని హక్కుల గురించి వివరించారు. బడిబయట పిల్లలను గుర్తించి

మాట్లాడుతున్న బత్తుల పద్మావతి

పాఠశాలలో చేర్పించేందుకు విద్యాశాఖ ద్వారా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పిఆర్‌పి, మహిళా పోలీసు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాఠశాలలకు సక్రమంగా హాజరు కాని పిల్లల వివరాలను సేకరించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు ఏమైనా సమస్యలు వస్తే లెటర్ రాసి ఫిర్యాదుల పెట్టెలో వేసి పరిష్కరించుకోవాలన్నారు. గుడ్ టచ్- బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి తన పొరుగు వారితో జాగ్రత్తగా మసలుకోవాలన్నారు. అనంతరం వెన్నూరు-3, దేవిరెడ్డిపాలెం అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.సింగరావు, ఎంపిడిఒ రమణమూర్తి, సిడిపిఒ మాధవీలత, ఎంఇఒ సురేఖ, పెట్లూరు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ పి.అనూష, ఎస్ఐ జిలాని బాషా, శామ్యూల్ రాజ్, విక్టోరియా రాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న టిడిపి. జనసేనపార్టీల నాయకులు

వైసిపిని ఓడించాలి : టిడిపి

ప్రజాశక్తి-దర్శి

అందరూ ఐక్యంగా ఉండి 2024 ఎన్నికల్లో వైసిపిని ఓడించాలని టిడిపి నియోజకవర్గ పరిశీలకులు బ్రహ్మయ్య చౌదరి, జనసేన ఇన్‌ఛార్జి బొటుకు రమేష్ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి పాలన ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలందరినీ ఇబ్బంది పెడుతోందన్నారు. ఏ తప్పూ చేయని చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌పై కేసులు పెట్టడం అన్యాయమన్నారు. ప్రస్తుతం ఓట్ల చేర్పులు, మార్పులు జరుగుతున్నాయని ప్రతి గ్రామంలోని నాయకులందరూ బూత్ లెవల్‌లో ఓట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, నాయకులు నాగులపాటి శివకోటేశ్వరరావు, పిడతల నెమిలయ్య, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, నాయకులు గర్నెపూడి స్టీవెన్, శోభారాణి, పౌలు, మారం రమేష్, వెలుగొండారెడ్డి, జనసేన పార్టీ నాయకులు తోట రామారావు, వెంకట శేషయ్య, భూలక్ష్మీ ప్రసాద్, షబీఉల్లాఖాన్, కొండయ్య, చిరంజీవి, పాపారావు, ఇర్షాద్, సుబ్బారావు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఉప్పుగుండూరు శాఖా గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రదర్శనను ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినప్పటికీ పుస్తక పఠనం అవసరం ఎంతైనా ఉందన్నారు ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసు కోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహన్, సామాజిక సేవా కార్యకర్త తెలగతోటి శామ్యూల్, వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ ఉపాధ్యక్షుడు కొంజేటి వెంకట సురేష్ బాబు, శ్రీనివాసరెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

కొండపిలో పుస్తక పఠనం

ప్రజాశక్తి-కొండపి

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నియోజకవర్గ పంచాయతీ కార్యదర్శుల ఇన్‌ఛార్జి టి.అశోక్ తెలిపారు. బాగా చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాలు పుస్తక పఠనం ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టి.అశోక్ మాట్లాడుతూ డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మద్యం పానం, దూమపానం చేయడం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది, గ్రంథాల పాఠకులు పాల్గొన్నారు.

మేలైన వంగడాలను ఎంచుకోవాలి

ప్రజాశక్తి-దర్శి

రైతులు మేలైన శనగ వంగడాలను ఎంచుకుని అధిక దిగుబడులు సాధించాలని కేవికే ప్రధాన శాస్త్రవేత్త, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.వి.ఎన్.దుర్గా ప్రసాద్ తెలిపారు. స్థానిక కేవీకేలో రైతులకు రబీలో శనగ సాగుపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్లరెడ్డి, జాహ్నవి, ఆదిలక్ష్మి, డాక్టర్ ప్రమీల రాణి, ఏడీఏ బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

గురువారం 16 నవంబర్ 2023

వైసిపి పాలనకు నూకలు చెల్లాయి

టిడిపి, జనసేన నేతలు

కార్యకర్తలకు అభివాదనం చేస్తున్న కొండయ్య, స్వాములు

ప్రజాశక్తి - చీరాల

చంద్రబాబును అక్రమంగా జైలు పాలు చేసిన వైసిపి పాలనకు ఇక రాష్ట్రంలో నూకలు చెల్లాయని, టిడిపి, జనసేన కలయికతో రాష్ట్ర ప్రజల్లో నూతన ఉత్సాహం వచ్చిందని టిడిపి, జనసేన నేతలు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశానికి టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఎంఎం కొండయ్య, జనసేన నియోజవర్గ ఇన్చార్జి అమంచి స్వాములు తమ తమ నాయకులతో హాజరైయ్యారు. కొండయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పేరుతో వైసిపి నిధులను స్వాహా చేస్తుందని ఆరోపించారు. గతంలో నీతులు చెప్పిన వాళ్ల ప్రస్తుతం రేషన్, ఇసుక మాఫియాకు తెరలేపి యదేచ్ఛగా ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని అన్నారు. జనసేన కలిసి రావటం బలం చేకూరిందని అన్నారు. 17నుండి ఇంటింటికి వెళ్లే కార్యక్రమం, ఉమ్మడి మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు. రాష్టంలోను, నియోజకవర్గంలోను మంచి రోజులు మొదలయ్యాయని, ఇక వైసీపీకి నూకలు చెల్లాయని అన్నారు. జనసేన ఇన్చార్జి ఆమంచి స్వాములు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతుంటే నియోజకవర్గంలో రాక్షస పాలన జరుగుతోందని అన్నారు. రామన్నపేటలో అక్రమంగా తమ నాయకులను నామినేషన్లను వేయకుండా అడ్డుకోవటం జరిగిందని అన్నారు. కొందరిపై దాడి చేసి, మరికొందరిని జీపు ఎక్కించుకుని వెళ్లారని అన్నారు. ఇకపై అలాంటి ఘటనలు మరల జరిగిన, అక్రమాలకు పాల్పడిన తరిమి కొట్టించుకునే పరిస్థితులు ఉంటాయని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా ప్రతి పనికి ఒక రేటు పెట్టి ప్రజలను నీడిస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి బాలనేని శ్రీనివాసరెడ్డికి సమీప బంధువైన డిపిఓ నారాయణరెడ్డి ద్వారా జిల్లాను అనేక చర్యలకు పాల్పడుతున్నారని దీనిపై విచారణ జరిపించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులను తమ ఆధీనంలో ఉంచుకొని పంచాయతీ నిధులు మొత్తాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపించారు. గవినివారిపాలెం, బోయినవారిపాలెం, వేటపాలెం ప్రాంతాలలో అక్రమంగా ఇసుక తవ్వకాలను జరుపుతు అధిక రేట్లతో విక్రయాలు చేస్తూ దోచుకుంటున్నారని అన్నారు. త్వరలోనే తామంతా ఆయా ప్రాంతాలను పరిశీలించి వాస్తవాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామని అన్నారు. భవిష్యత్తులో అలియన్స్‌లో చీరాల నియోజకవర్గ సీటు ఎవరికి ఇచ్చిన సరే సోదర భావంతో ఐక్యంగా పనిచేసి అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ప్రజలు అందరూ సహకరించి రాబోయే ఎన్నికలలో గెలుపుకు కృషి చేయాలని కోరారు. ముందుగా టిడిపి, జనసేన నాయకులు పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి పరిశీలకులు నాతని ఉమామహేశ్వరరావు, జనసేన పరిశీలకులు గూడూరి శివరాం ప్రసాద్, టిడిపి మాజీ జెడ్‌పిటిసి గుద్దంటి చంద్రమౌళి, కిరణ్, డేటా నాగేశ్వరావు, కౌతరపు జనార్ధన్, టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను, గంజి పురుషోత్తం, అమంచి రాజేంద్ర, గౌరీ అమర్నాథ్, జనసేన నాయకులు మామిడాల శ్రీనివాసరావు, పాలవలస శ్రీను, గోపాల కృష్ణ, బొగ్గుల పార్థసారధి, సోమిశెట్టి కిరణ్, బాపట్ల జిల్లా కాపు సంక్షేమ సేన మహిళా అధ్యక్షులు కారంపూడి పద్మిని పాల్గొన్నారు.

రాష్ట్రంలో టిడిపి బావుటా ఎగరేయాలి..

సభలో టిడిపి, జనసేన నేతలు

ప్రజాశక్తి - బాపట్ల

టిడిపి, జనసేన సంయుక్తంగా పనిచేసి వైసీపీని మట్టి కరిపించి రాష్ట్రంలో టిడిపి బావుటా ఎగురవేసేందుకు టిడిపి, జనసేన కార్యకర్తలు దీక్ష దక్షతలతో వీర సైనికుల్లా పనిచేయాలని టిడిపి ఇన్‌చార్జి వేగేసేన నరేంద్ర వర్మ అన్నారు. స్థానిక ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో టిడిపి, జనసేన సమన్వయ కమిటీ సంయుక్తంగా నిర్వహించారు. వైసీపీపై సంయుక్తంగా కలిసి పోరాటాన్ని కొనసాగించాలని అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం రెండు పార్టీలు కలిసి పనిచేస్తాయని అన్నారు. ఈ నెల 17వరకు భవిష్యత్తు గ్యారెంటీ ఇంటింటి ప్రచారాన్ని టిడిపి - జనసేన నాయకులు సమన్వయంతో నిర్వహించాలని నిర్ణయించారు. బూతుల వారీగా ఓటర్ల జాబితా పరిశీలన చేయాలని కోరారు. నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే, ఇంఛార్జ్‌పై ఛార్జ్ షీట్ తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై చర్చ పెట్టాలని అన్నారు. నిరుద్యోగం, కరువు పరిస్థితిపై చర్చ చేయనున్నట్లు తెలిపారు. ఇరుపార్టీల సామాజికవర్గాల ఉమ్మడిగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రతి 15రోజులకు ఇరుపార్టీల నాయకులు ఉమ్మడిగా మీడియా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. ప్రజా సమస్యలపై ఇరు పార్టీ నాయకుల ఉమ్మడి పోరాటం చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో అధ్వానంగా ఉన్న రోడ్ల దుస్థితిపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సలగల రాజశేఖర్ బాబు, తాత జయప్రకాష్ నారాయణ, చుండూరుపల్లి శివ, జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, బాపట్ల జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివ నారాయణ, గుంటుపల్లి తులసి కుమారి, మణికంఠ, కత్తి నాగలక్ష్మి, జె విజయ మోహిని పాల్గొన్నారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎంపిపి నాగమ్మ

శనగల కొనుగోలు ప్రారంభం

ప్రజాశక్తి - పంగులూరు

సబ్సిడీ ధరపై శనగల కొనుగోలును ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జడ్పిటిసి రాయిని ప్రమీల బుధవారం ప్రారంభించారు. ఎఒ సుబ్బారెడ్డి మాట్లాడుతూ జేజే-11 రకం శనగ విత్తనాలు మండలానికి 685 క్వింటాళ్లు వచ్చాయని తెలిపారు. క్వింటా ధర రూ.8,100అని తెలిపారు. 40శాతం రాయితీపై రైతులకు రూ.4,860 లకు ఇస్తున్నామని అన్నారు. కాక్-2 రకం శనగలు మండలానికి వెయ్యి క్వింటాళ్లు వచ్చాయని అన్నారు. వీటి ధర క్వింటా రూ.14,050లు ఉందని, వీటికి 40శాతం రాయితీ క్వింటాకు రూ.5,620లు పోను రైతులు రూ.8,430లు చెల్లించాల్సి ఉందని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు యూరియా, డిఏపి, 20:20, 10:26:26 ఎరువులను ఎమ్మార్పీ రేట్లకే అమ్ముతున్నా మని తెలిపారు. కౌలు రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వటం లేదని తెలిపారు. గతంలోనే కలెక్టర్‌కు, జెడిఏకు, ఏడిఏకు తెలిపామని అన్నారు. అయినా ఈ సమస్యను ఇంతవరకు పరిష్కారం చేయలేదని తూర్పు కొప్పెరపాడుకు చెందిన కౌలు రైతు ఎనికపాటి శ్రీనివాసరావు తెలిపారు. సెనగలు విత్తుకునే సీజన్ దాటిపోతుందని అన్నారు. అధికారులు ఈ విషయమై వెంటనే నిర్ణయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ఏఎఓ అమృత, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయని వెంకటసుబ్బారావు, రైతులు ఎనికపాటి శ్రీనివాసరావు, గాదే బ్రహ్మారెడ్డి, చిలుకూరి వీర రాఘవయ్య, అడ్డగిరి రాఘవులు, అద్దంకి ఉమ్మయ్య పాల్గొన్నారు.

రీ సర్వేకు రైతులు సహకరించాలి

మండల సమావేశంలో తహశీల్దారు పద్మావతి

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని రేణింగివరం, కస్యాపురం గ్రామాల్లో భూముల రీ సర్వే జరుగుతుందని, ఈ సర్వేకు ఆటంకంగా ఉన్న సుబాబుల్ తోటలను తొలగించి రైతులు సహకరించాలని తహశీల్దారు పద్మావతి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. రీ సర్వేకు సుబాబుల్ తోటలు అడ్డుగా ఉన్నాయని అన్నారు. దీనివలన రీ సర్వే చేయడం కష్టంగా ఉందని తెలిపారు. సుబాబుల్ తోటలను తొలగిస్తే రీ సర్వే త్వరగా పూర్తిచేసి రైతులకు పాస్ పుస్తకాలు అందిస్తామని చెప్పారు. రేణింగవరం, కస్యాపురం, జాగర్లమూడి వారి పాలెం గ్రామాల రైతులకు నోటీసులు కూడా ఇచ్చామని చెప్పారు. సుబాబుల్ తోటలను తొలగించకపోతే రీసర్వే ఆగిపోతుందని అన్నారు. దానివలన రైతులకు పాస్ పుస్తకాలు ఇవ్వడం ఆలస్యం అవుతుందని అన్నారు. తూర్పు కొప్పెరపాడు విఆర్ఓ ఎవరని ఆ గ్రామ సర్పంచి ప్రశ్నించారు. చిన్న అంజయ్యను తూర్పుకొప్పెరపాడు గ్రామానికి వీఆర్వోగా నియమించామని తహశీల్దారు తెలిపారు. ఎఒ సుబ్బారెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులకు సబ్సిడీపై విత్తనాలు ఇవ్వకపోతే భూ యజమానులకు ఇస్తామని తెలిపారు. కౌలు రైతుకి ఇస్తే రైతుకు ఇవ్వమని చెప్పారు. కౌలు రైతులకు సబ్సిడీ విత్తనాలు విషయమై త్వరలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేస్తారని అన్నారు. మినీ ట్రాక్టర్లు 40 శాతం సబ్సిడీపై ఇస్తున్నట్లు హార్టికల్చర్ శాఖ బాధ్యులు తెలిపారు. మినీ ట్రాక్టర్ ధర రూ.3లక్షల అవుతుందన్నారు. ప్రతి పదివేల లీటర్ల నీటికి 100 గ్రాములు బ్లీచింగ్ పౌడర్ కలపాలని ఆర్డబ్ల్యూఎస్ ఎఈ శివయ్య తెలిపారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇచ్చే కులాయి కలెక్షన్లు ఉచితమని తెలిపారు. ఎవరు డబ్బులు చెల్లించవద్దని అన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఇప్పటికీ ఎవరైనా కట్టకపోతే ఒక్కో దానికి రూ.10వేలు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా ఇస్తారని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ.11.69కోట్లు మంజూరయ్యా యని తెలిపారు. కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడం వలన టెండర్లు ఆగిపోయాయని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిహెచ్‌సి వైద్యులు డాక్టర్ శివ చెన్నయ్య కోరారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రజలంతా ఎంతో సహకరించారని చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎఈ విశ్వ మోహన్ మాట్లాడుతూ ప్రాజెక్టులో నీరు తక్కువగా ఉండటం వలన తాగునీటికి మాత్రమే నీరు ఇస్తామని చెప్పారు. ప్రజలు సాగర్ నీటిని తాగునీటి చెరువులకు నింపుకోవాలని కోరారు. ఎంపీడీఒ రామాంజనేయులు మాట్లాడుతూ అధికారులు కూడా ఎక్కడ అవినీతికి పాల్పడకుండా నిస్పక్షపాతంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తేళ్ల నాగమ్మ, జడ్పిటిసి రాయిని ప్రమీల, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిని వెంకట సుబ్బారావు, మండల కో ఆప్షన్ నెంబరు కాసిం ఖాన్ పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న లీగల్ ఆఫీసర్ సారంగపాణి

కుష్టు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కుష్టి వ్యాధిపై విద్యార్థులకు అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. డిప్యూటీ పారా లీగల్ ఆఫీసర్ సారంగపాణి మాట్లాడుతూ పోలియో, మశూచి రహిత దేశంగా చేయగలిగామని అన్నారు. కుష్టి వ్యాధి రహిత దేశంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. సాధారణంగా చర్మం రంగు కంటే కొంత తక్కువ రంగు లేదా రాగి రంగు ఉన్న స్పర్శ లేని మచ్చలు, నూనె పూసినట్టుగా నిగనిగలడే స్పర్శ లేని చర్మం ఉన్నట్లయితే ప్రాథమికంగా కుష్టి వ్యాధి ఉన్నట్లు నిర్ధారించుకోవచ్చని తెలిపారు. కుష్టి వ్యాధికి సంబంధించి ఎలాంటి మూఢనమ్మకాలు, అపోహలు విశ్వసించవద్దని అన్నారు. కుష్టి వ్యాధి పట్ల సమాజంలో అవగాహన పెంచడానికి సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుష్ఠ రోగులను ప్రేమతో ఆప్యాయంగా చూడాలని అన్నారు. వారి పట్ల వివక్ష చూపరాదని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఈవిఆర్ గిరి కుమారి పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

ఎమ్మెల్యే ఏలూరి పర్యటన

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక అద్దంకి నాంచారమ్మ ఆలయంలో అయ్యప్పలకు గత కొన్ని సంవత్సరాల నుండి అన్నదానం చేస్తున్నారు. అయ్యప్ప, ఇతర మాల ధారులకు అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బుధవారం ప్రారంభించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గురుసప్తమి హరి ఆధ్వర్యంలో అయ్యప్పలు ఎమ్మెల్యే ఏలూరిని ఘనంగా సత్కరించారు. అనంతరం పర్చూరుకు చెందిన డిప్లమా విద్యార్థి నాగ ప్రత్యుల్ ఏలూరి సాంబశివరావు చిత్రపటాన్ని బొగ్గుతో చిత్రీకరించి ఏలూరికి అందజేశారు. ప్రత్యుల్‌ని ఏలూరి అభినందించారు.

ఉమ్మడి ఖాతాలోనే విద్యా వసతి దీవెన

ప్రజాశక్తి - బాపట్ల

జె రాజాదెబోరా

జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన పథకాన్ని ప్రభుత్వం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు అర్హులైన విద్యార్థినీ, విద్యార్థుల తల్లి ఉమ్మడి బ్యాంకు ఖాతాలో జమచేస్తారని, ఈనెల24 లోగా బ్యాంకులలో ఉమ్మడి ఖాతాలు తెరవాలని బీసీ సంక్షేమం, ఎస్సీ సాధికారత అధికారి జె రాజా దెబోరా తెలిపారు. 2022- 23విద్యా సంవత్సరంలో చివరి సంవత్సరం చదువుచున్న విద్యార్థినీ, విద్యార్థులు, ఎస్సి విద్యార్థులు ఉమ్మడి బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం మినహాయింపు కల్పించిందని అన్నారు. అర్హత గల విద్యార్థినీ, విద్యార్థులు వెంటనే మీ దగ్గరలో ఉన్న బ్యాంకులను సంప్రదించాలని కోరారు. విద్యార్థి, తల్లి ఉమ్మడి బ్యాంకు ఖాతాను వెంటనే తెరిచి సంబంధిత బ్యాంకు అకౌంట్‌ను సంబంధిత సచివాలయంలో ఈనెల24నాటికి అప్ డేట్ చేయించుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువులో ఉమ్మడి ఖాతాలు తెరచిన విద్యార్థినీ, విద్యార్థులకు మాత్రమే వచ్చే విడత జగనన్న విద్యా దీవెన జగనన్న వసతి దీవెన పథకం క్రింద లబ్ది పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న రైతులు

కలెక్టర్‌ను కలిసిన మండువవారిపాలెం రైతులు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు సమీపంలోని మండువవారి పాలెంలో గ్రామంలోని పలు సర్వేనెంబర్లలో ఫోర్జరీ సంతకాలు, నకిలీ డాక్యుమెంట్లతో పలువురు తమ భూములు ఆక్రమిస్తున్నారని, వారి నుంచి తమకు రక్షణ కల్పించి, తమ భూములు తమకు దక్కేలా చూడాలని మండువవారి పాలెంకు చెందిన పలువురు రైతులు బుధవారం జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేషన్‌కుమార్‌ను కలిసి వినతిప్రతం అందజేశారు. అక్రమ పత్రాలు సృష్టించి భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వారిమీద చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణ జరిపి న్యాయం చేస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు.

పల్లెపాలెం బీచ్ వద్దకు

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం సమీపంలోని బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జి వద్ద నుంచి పల్లెపాలెం బీచ్ వరకూ రూ.2.75 కోట్లతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణానికి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి.. నెలరోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. బకింగ్‌హామ్ కెనాల్ బ్రిడ్జి నిర్మాణ పనులు తాను 80 శాతం మేర పూర్తి చేసినట్లు మాజీ ఎమ్మెల్యే దామచర్ల చెబుతున్నారని, వాస్తవానికి అధికారుల నివేదికల ప్రకారం ఆయన హయాంలో కేవలం 44 శాతం పనులు మాత్రమే పూర్తయినట్లు తెలిపారు. అందుకు కోసం రూ.8 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. తన హయాంలో రూ.9 కోట్ల మేర పనులు చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఈ వంతెనను 2018 నాటికే పూర్తి చేయాల్సి ఉందన్నారు. అప్పట్లో పనులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం నిధులు నిలుపుదల చేసినట్లు తెలిపారు. అయితే వాహనాలు వెళ్లే విధంగా తన సొంత నిధులు రూ.40 లక్షలతో మెటీరియల్ కాంట్రాక్టర్‌కు ఇప్పించి పనులు చేయించినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ వద్ద తాను డబ్బులు తీసుకొన్నానని దుర్మార్గంగా మాట్లాడటం సరికాదన్నారు. కొత్తపట్నం మండల ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులతో ప్రజల సమక్షంలో ఈనెల 23న సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. గడపగడపకూ కార్యక్రమం ద్వారా అన్ని గ్రామాల్లో తిరిగి ప్రజలు సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, రోడ్డు భవనాల శాఖ ఎఇ దేవానందం, ఇఇ గోపినాయక్, డిఇ అరుణకుమారి, జెఇ శ్రీకాంత్, కాంట్రాక్టర్ షాహుల్ హమీద్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి, వైసిపి నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావు, వాయల మోహనరావు, కాంతారెడ్డి, వెంకటేశ్వర్లు, బలగాని శ్రీనివాసరావు, వాయల సుమతి, సర్పంచులు, ఎంపిటిసిలు, తహశీల్దారు రమణారావు, ఇఒపిఆర్‌డి బాలచెన్నయ్య, పిఆర్ డిఇ శివరామకష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న బాలినేని శ్రీనివాసరెడ్డి

డాక్టర్లు గణేష్, కేశవతిని వైసిపిలోకి ఆహ్వానిస్తున్న సిఎం జగన్

వైసిపిలో చేరిన వైద్యులు గణేష్, కేశవతి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

రేపల్లె నియోజకవర్గానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఈవూరి గణేష్, డాక్టర్ ఈవూరి కేశవతి సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీడీపీ మాజీ మంత్రి ఈవూరి సీతారావమ్మ, మాజీ ఎమ్మెల్యే ఈవూరి సుబ్బారావుల తనయుడు ఈవూరి గణేష్. ఈవూరి సీతారావమ్మ కూచినపూడి నియోజకవర్గం నుంచి 1985, 1989, 1994లో టీడీపీ ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా పనిచేశారు. బీసీ గౌడ సామాజికవర్గానికి చెందిన డాక్టర్ ఈవూరి గణేష్ 2009లో పీఆర్పీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా రేపల్లె నుంచి పోటీ చేశారు. జగన్‌ను కలిసిన వారిలో ఎంపీ మోపిదేవి వెంకటరమణ ఉన్నారు.

రోడ్లపై పశువులు సంచరిస్తే చర్యలు

కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు రోడ్ల మీదకు ఎవరైనా గేదెలు, ఆవులు, ఎద్దులు, దూడలు లాంటి పశువులను ఇష్టారీతిన వదిలితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో హెచ్చరించారు. పశువులు రోడ్లమీద తిరుగుతూ ట్రాఫిక్‌కు, ప్రజలకు ఇబ్బందిగా మారాయని, అనేక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని తెలిపారు. పశు యజమానులు వారి పశువులను వారి సొంత స్థలాలలో ఉంచుకోవాలని, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లేని పక్షంలో తమ పరిధిలో ప్రగతి కాలనీలో నిర్మించిన బందెల దొడ్డికి పశువులను తరలిస్తామని తెలిపారు. అక్కడ వాటిని నిర్బంధించడమే కాకుండా ఒక్కింటికి రోజుకు ఎద్దుకు రూ.రెండు వందల యాభై, గేదెకి రూ.రెండు వందల యాభై, దూడలకు రూ.నూటయాభై చొప్పున అపరాధ రుసుం వసూలు చేస్తామని హెచ్చరించారు.

ఓటు చాలా విలువైంది: ఆర్డీవో

ప్రజాశక్తి-నగరం

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా విలువైందని రేపల్లె ఆర్డీవో హెలా షారోన్ అన్నారు. బుధవారం నగరంలోని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రేపల్లె ఆర్డిఓ హెలా షారోన్ హాజరై మాట్లాడారు. డెమోక్రసీని కాపాడుకోవాలంటే ఒకే ఒక్క ఆయుధం ఓటు అని అన్నారు. ఒక ఓటు ఒక మంచి సమాజాన్ని సష్టిస్తుందన్నారు. ఓటు వజ్రాయుధమని, అందుకే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు అవసరన్నారు. అందువల్ల ఓటును వివేకంతో, విజ్ఞతతో వేయాల్సిన బాధ్యత పౌరులపై ఉందన్నారు. మనల్ని పాలించే అవకాశాన్ని మంచి వారికి, సమర్థులకు ఇవ్వడం ద్వారా ఇది సాధ్యపడుతుందన్నారు. భవిష్యత్తులో మన దేశాన్ని ముందుకు ఎలా తీసుకెళ్లాలి అని ఆలోచన ప్రతి ఒక్క యువతీ, యువకుల్లో ఉండాలన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో, ప్రజాస్వామ్య మనుగడకు ఓటుహక్కే కీలకమని స్పష్టం చేశారు. అలాంటి ఓటుహక్కును పొందడం, దానిని సక్రమంగా వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును పొంది తీరాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం. ప్రమీల, డిప్యూటీ తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ అనగాని హరికష్ణ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో షారోన్

21న ఒంగోలుకు బస్సుయాత్ర

జయప్రదం చేయాలని బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వైఎస్ఆర్ కాంగ్రెసుపార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఈ నెల 21న ఒంగోలులో జరగనుందని, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఆ పార్టీ ఒంగోలు నియోజకవర్గ నాయకులతో బుధవారం ఆయన తన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, వారికి ఈ రాష్ట్రంలో జరిగిన న్యాయం ప్రజలకు వివరించేందుకే సామాజిక సాధికార బస్సుయాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 21న ఒంగోలు నగరంలో బస్సు యాత్ర జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, పార్టీ నగర కన్వీనర్ కటారి శంకర్, బిసి సెల్ నాయకులు గోలి తిరుపతిరావు, మహిళా విభాగం నాయకులరాలు టి మాధవి, ఒడా చైర్మన్ శింగరాజు మీనాకుమారి, నగరానికి చెందిన కార్పొరేటర్లు, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాలినేని శ్రీనివాసరెడ్డి